జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

సిరికొండ, జనవరి 24 : 67వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి కె. రోహిత్ ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కోర్బ జిల్లాలో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రోహిత్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

గణిత ప్రతిభా పరీక్ష పోటీలకు..

సారంగాపూర్/వేల్పూర్, జనవరి 24: రూరల్ మండలంలోని కొత్తపేట్ (మల్కాపూర్ (ఎం)) జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పదోతరగతి విద్యార్థి మాగని నందకిశోర్ రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీల్లో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన నందకిశోర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. నందకిశోర్‌తోపాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు రాఘవాపురం గోపాలకృష్ణను హెడ్మాస్టర్ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిరాజ్ హుస్సేన్, రమేశ్, ఆనందకుమారి, లక్ష్మణ్, సాయిలు, మధుకర్, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

మోతె గ్రామంలో..

వేల్పూర్ మండలంలోని మోతె గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి రామకృష్ణ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం గణేశ్ తెలిపారు. విద్యార్థిని ఉపాధ్యాయులుఅ భినందించారు.

రైస్‌మిల్లు తనిఖీ

రుద్రూర్, జనవరి 24 : మండలకేంద్రంలోని ఓ రైస్‌మిల్లులో బుధవారం సివిల్ సప్లయీస్ డీటీ నిఖిల్ తనిఖీలు చేపట్టారు. రాజస్థాన్ పాసింగ్ నుంచి వచ్చిన లారీలో ఉన్న బియ్యం బస్తాలను పరిశీలించి, శాంపిళ్లను సేకరించారు. శాంపిల్ రిపోర్టు రావడానికి రెండు రోజులు పడుతుందని, అప్పటివరకు లారీని రైస్‌మిల్లులోనే ఉంచాలని సూచించారు.

నల్లవెల్లిలో క్రికెట్ పోటీలు

ఇందల్వాయి/ మోపాల్ (ఖలీల్‌వాడి), జనవరి 24 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నల్లవెల్లిలో సాకలి సాయిలు జ్ఞాపకార్థం బుధవారం క్రికెట్ పోటీలను నిర్వహించగా.. సర్పంచ్ నోముల విజయలక్ష్మారెడ్డి ప్రారంభించారు. మొత్తం ఆరు జట్లు పాల్గొనగా ఫ్రెండ్స్ యూత్ సీనియర్ టీం విజేతగా నిలిచిందని తెలిపారు. మోపాల్ మండలం బోర్గాం (పీ) ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'భారత రాజ్యాంగం పౌరుల హక్కులు – బాధ్యతలు' అనే అంశంపై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించారు. 9, 10వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శంకర్, పాఠశాల సిబ్బంది, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-1, Dist. Nizamabad** agreed to accord Loan to Borrower Y.V. Ram Mohan Rao S/o Y.Ganga rao, Occ:Business, Occu; Business R/o H:No :1-13-400, Vinayak Nagar Nizamabad on mortgage of his schedule referred property to secure the loan. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Existing open plot bearing No. 7, admeasuring 200 Sq Yds as per L.P. No. 17/2005/HRO Dt 13-4-2005 under sy no 427 at Bheem rao Enclave, situated at Vinayak Nagar Nizamabad [Subject matter of the Regd Sale Deed Doct No.9655/2012 Dt 8-08-2012, SRO Nizamabad]

Bounded by : North :Plot no. 8, South : Plat no. 6, East : Plot no 11 ,West : 40-0" wide Road.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-1,** Dist. Nizamabad agreed to accord Loan to Borrower Shaik Saleem S/o Moinuddin Occ Business, & Smt. Faaheem Begum w/o Shaik Saleem Occu; House wife, Both R/O H:No 9-20-1475/1/A, Auto nagar Nizamabad on mortgage of their schedule referred property to secure the loan. The above prospective loanee agreed to create first charge against schedule propert A & B mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property...Hence this notice

SCHEDULE OF THE PROPERTY - A

The Existing GI sheet roofed shop with open place bearing M.No. 12-5-148, situated at Arsapally, Nizamabad with total plot area of 74-66 sq Yds and G.I. sheet plinth area of 103-50 Sq Fts situated at Arsapally, Nizamabad [Subject matter of the Regd. Sale Deed Doct No.6810/2007, SRO Nizamabad Rural]

Bounded by: North :Plot no. 6 of P.Anil Kumar ,South : House of Tenugu Laxmi,East :Road ,West : J.J. pipe compound

SCHEDULE OF THE PROPERTY- B

The Existing G.I. sheet roofed shop with open place bearing M.No. 12-5-148/1A constructed on open plot no-6 in sy no 135, with plot area of 60 Sq Yds situated at Arsapally, Nizamabad [Subject matter of the Regd Sale Deed Doct. No.4329/2008, Dt. 16-6-2008 SRO Nizamabad)

Bounded by : North : House of B.Sailoo ,South : House of Faheem Begum, East : Road,West : J.J. pipe.compound

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కమ్మర్‌పల్లి శాఖ, నిజామాబాద్, తెలంగాణ-503308

అమ్మకం ప్రకటన

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)}

దిగువ వారికి	తేది: 08.01.2024
రుణగ్రహీత: 1) శ్రీ మహమ్మద్ అమీర్, తండ్రి Md. ఖాసిం, ఇం.నం. 3-44, ఉప్లూర్ గ్రామం, కమ్మర్‌పల్లి మండలం, నిజామాబాద్ జిల్లా – 503308	హామీదారులు: 1) శ్రీ సోమ సాయన్న, తండ్రి నడిపి బజన్న, ఇం.నం. 8-46, ఉప్లూర్ గ్రామం, కమ్మర్‌పల్లి మండలం, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ – 503308, 2) శ్రీ బద్దం తిరుపతి రెడ్డి, తండ్రి పెద్ద గంగారాం, ఇం.నం. 5-34, ఉప్లూర్ గ్రామం, కమ్మర్‌పల్లి మండలం, నిజామాబాద్- 503308.

సర్/మేడమ్

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీ **మహమ్మద్ అమీర్**కి చెందిన ఆస్తి యొక్క విక్రయం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కమ్మర్‌పల్లి సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **05-06-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **22-11-2023న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంకుకు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహ ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహ బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఆస్తి షెడ్యూల్: నిజామాబాద్ జిల్లా, కమ్మర్‌పల్లి మండలం, ఉప్లూర్ గ్రామం వద్ద గల RCC రూఫ్ మరియు C.T. రూఫ్ G.P. ఇంటి నం. 3-44 యావత్తు. మొత్తం ఏరియా విస్తీర్ణం 124.55 చ.గజాలు లేదా 101.14 చ.మీటర్లు. బిల్టప్ ఏరియా RCC రూఫ్ 396 చ.అడుగులు మరియు C.T. రూఫ్ 315 చ.అడుగులు. **సరిహద్దులు: తూర్పు:** G.P. రోడ్, **పడమర:** మహమ్మద్ షార్జహాన్ ఇల్లు, **ఉత్తరం:** మహమ్మద్ ఇల్లు, **దక్షిణం :** సందు.

ప్రదేశం: నిజామాబాద్ | సం/- అధీకృత అధికారి,
తేది: 08-01-2024 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

పొతంగల్‌లో బాలికలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇందల్వాయి కేజీబీవీలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ శోభ

సాలూరా మండల కేంద్రంలో మాట్లాడుతున్న బోధన్ ఎంపీపీ బుద్దెసావిత్రీ రాజేశ్వర్

బాల్కొండలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోటగిరి/మోస్రా(చందూర్)/ఇందల్వాయి/వర్ని/శక్కర్‌నగర్/బోధన్‌రూరల్/భీమ్‌గల్/రెంజల్/ బాల్కొండ/ఏర్గట్ల, జనవరి 24: జిల్లావ్యాప్తంగా జాతీయ బాలికల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు బాలికల హక్కులు, బాల్యవివాహాల ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. పొతంగల్ హైస్కూల్ ఆవరణలో బాలల రక్షణ, బాలికల్లో నైపుణ్య అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేశ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఐసీడీఎస్ పొతంగల్ సెక్టార్ సూపర్‌వైజర్ సుమలత.. బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వర్ని శంకర్, ఎంపీటీసీ కేశ వీరేశం, సూపర్‌వైజర్లు సుమలత, మణి, మాజీ ఎంపీపీ పవన్, గంట్ల విఠల్, గోవర్ధన్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మోస్రా మండలంలోని గోవూర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికలకు హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆడపిల్లలపై జరిగే అన్యాయాలు, ఎదుర్కొనే విధానం, బాల్యవివాహలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మమత, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, హెచ్‌ఎం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందల్వాయిలోని కేజీబీవీలో హెడ్మాస్టర్ స్రవంతి, ఐడీసీఎస్ సూపర్‌వైజర్ శోభ పరిశుభ్రత, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహల ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వర్ని మండలం జాకోరాలో చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్‌వాడీ టీచర్లు బేటీ బచావో – బేటీ పడావో అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రిజ్వానా, శోభారాణి, స్వర్ణలత, ఏఎన్‌ఎం అంజలీబాయి, ఆశవర్కర్లు సుమలత, కళావతి పాల్గొన్నారు.

బోధన్ పట్టణం రాకాసీపేట్‌లోని ప్రైమరీ పాఠశాలలో పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధికా రాథోడ్ అవగాహనా సదస్సు నిర్వహించారు. సాలూరా మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ మాట్లాడారు. సర్పంచ్ బుయ్యన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండలంలోని జాగిర్యాల్, బడాభీమ్‌గల్, సంతోష్ నగర్, భీమ్‌గల్‌లో వివిధ అంశాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అవగాహన కల్పించారు. బాలికలను క్రీడాపోటీలు నిర్వహించారు. రెంజల్‌లో ర్యాలీ నిర్వహించారు. బేటీబచావో– బేటీ పడావో అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలారాణి తెలిపారు. ఎంపీపీ రజిని, సర్పంచ్ రమేశ్‌కుమార్ పాల్గొన్నారు. ఏర్గట్ల కేజీబీవీ పాఠశాలలో బాలికలకు వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించి బహుమతిలు అందజేశారు. ఐసీడీఎస్ మండల అధికారిణి నాగలక్ష్మి, ఎస్‌వో సుంకరి సంధ్యా తదితరులు పాల్గొన్నారు. బాల్కొండలో మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 5 నుంచి 9వ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలికలు ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

ఇమ్యూనైజేషన్ తనిఖీ

ఆర్మూర్‌టౌన్, జనవరి24: పట్టణంలోని 33వ వార్డులో లోని మున్నూరు కాపు మినీ ఫంక్షన్‌హాలులో బుధవారం నిర్వహించిన యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం (యూఐపీ) సెషన్‌ను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌వో) బృందం సభ్యుడు డాక్టర్ అతుల్, డీఐవో అశోక్ కలిసి బుధవారం తనిఖీ చేశారు. చిన్న పిల్లలకు ఇస్తున్న టీకాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ పట్టణ పర్యవేక్షకుడు చంద్రశేఖర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీకాలను పరిశీలిస్తున్న డబ్ల్యూహెచ్‌వో టీం సభ్యుడు డాక్టర్ అతుల్

అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై తిరిగి కేదారేశ్వర ఆశ్రమానికి చేరుకున్న మంగిరాములు మహరాజ్‌కు భక్తులు బుధవారం ఘనస్వాగతం పలికారు. అనంతరం మహరాజ్‌కు పాదపూజ చేసి ఆశీర్వాదం అందుకున్నారు.– నందిపేట్, జనవరి 24

రుద్రూర్‌లో చిరుత సంచారం

రుద్రూర్, జనవరి 24 : మండలకేంద్రంలోని వరి, చెరుకు పరిశోధనా స్థానం పరిధిలో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పరిశోధనా కేంద్రంలో ఓ జంతువు కళేబరాన్ని బుధవారం ఉదయం గమనించిన స్థానికులు.. చిరుత దాడి చేసినట్లు ఉందని అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. అటవీశాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి చిరుత పాదముద్రను గుర్తించినట్లు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా బయటికి వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు చంద్రప్రకాశ్, బాబు, వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలిలో గ్రామ పంచాయతీ పాలక వర్గానికి బుధవారం గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ వెల్మల సునీత నర్సయ్య, ఉప సర్పంచ్ మస్కూరి లక్ష్మి, వార్డుసభ్యులతోపాటు ఎంపీటీసీ లక్ష్మిని సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.– రెంజల్, జనవరి 24

చెక్కులు అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

7వ డివిజన్‌లో అర్బన్ ఎమ్మెల్యే పర్యటన

వినాయక్‌నగర్, జనవరి 24 : నగరంలోని 7వ డివిజన్‌లో ఉన్న రోటరీనగర్, సాయిప్రియానగర్, చంద్రానగర్‌లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. మున్సిపల్ కమిషనర్ మకరంద్‌తో కలిసి బుధవారం పర్యటించారు. కాలనీల్లో డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించారు. స్థానికులు తమ సమస్యలను విన్నవించారు.

షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నగరంలోని బోధన్ రోడ్‌లో ఉన్న లిమ్రాగార్డెన్‌లో లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పంపిణీ చేశారు. 158 మందికి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, సౌత్, నార్త్ తహసీల్దార్లు, బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు శంకర్, నారాయణ, మధు, బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఖైజార్ చావుస్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మోర్తాడ్, జనవరి24: మోర్తాడ్ శివారులోని ధర్మన్నోల్ల నర్సయ్యకు చెందిన మొక్కజొన్న పంటలో ఉన్న విద్యుత్‌వైర్ తగిలి విద్యుదాఘాతానికి గురై కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌కు చెందిన అగ్గ మల్లేశ్(46) మృతి చెందాడు. బుధవారం ఉదయం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఆరా తీసినా సాయంత్రం వరకు వివరాలు తెలియలేదు. మృతి చెందిన వ్యక్తి మల్లేశ్ అని ఉప్లూర్ గ్రామస్తుల ద్వారా తెలిసింది. మల్లేశ్‌కు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

క్రికెట్ లీగ్ విజేత కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి, జనవరి 24: బషీరాబాద్‌లో నిర్వహించిన బషీరాబాద్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో కమ్మర్‌పల్లి జట్టు విజయం సాధించింది. బుధవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. విజేతగా నిలిచిన కమ్మర్‌పల్లి జట్టు, రన్నరప్‌గా నిలిచిన పల్లికొండ జట్టుకు సర్పంచ్ సక్కారం అశోక్ షీల్డ్‌ను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను కమ్మర్‌పల్లి జట్టుకు చెందిన ఉట్నూర్ చైతన్య గెలుచుకున్నాడు. గ్రామ కార్యదర్శి గంగాధర్, బీసీ ఏ అధ్యక్షుడు బందెల రాజు, ఎన్‌ఆర్‌ఐ ఖత్తర్ గంగాధర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పాషా, కమ్మర్‌పల్లి ఎంపీటీసీ మైలారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం

బోధన్ రూరల్, జనవరి24:అమ్దాపూర్‌లో బుధవారం సర్పంచ్ సిర్ప మంజులా సుదర్శన్, ఎంపీటీసీ బొమ్మిల్ల అంజమ్మ సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్. రాధాకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ కుర్మె రాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

బాల్కొండ, జనవరి 24: ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు బుధవారం నియోజకవర్గస్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో రిపోర్టు చేయాలని ఎంఈవో బట్టు రాజేశ్వర్ సూచించారు.

షూస్, టై, బెల్ట్‌ల పంపిణీ

మాక్లూర్, జనవరి 24: మండలంలోని డీకంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం తరఫున షూస్, టై, బెల్ట్‌లను అందజేసినట్లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ధృపత్‌కుమార్, సర్పంచ్ సవితా భోజన్న బుధవారం తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ పోశెట్టి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, జగదీశ్, నర్సింహమూర్తి, సావిత్రి, సంజీవ్, గిరిరాజు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

కమ్మర్‌పల్లి, జనవరి 24: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల్కొండలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఉపన్యాస పోటీల్లో కమ్మర్‌పల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎండీ.ఫైజాన్ ప్రథమ బహుమతి సాధించాడు. విద్యార్థిని బుధవారం కమ్మర్‌పల్లి హైస్కూల్‌లో హెచ్‌ఎం సాయన్న, ఉపాధ్యాయులు అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

మోర్తాడ్, జనవరి24: కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సుంకెట్, మోర్తాడ్ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర సభలను నిర్వహించారు. సర్పంచులు శ్రీనివాస్, బోగ ధరణి, ఉప సర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, పృథ్వీ, బోగ ఆనంద్, ఎంపీవో శ్రీధర్, ఏవో లావణ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

నిత్యావసర సామగ్రి పంపిణీ

విద్యార్థులకు సామగ్రిని అందజేసిన డీఈవో

ఆర్మూర్‌టౌన్, జనవరి24: ఇస్సాపల్లి, రాంపూర్ గ్రామాల్లో ఇటుక బట్టీ ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నిత్యావసర సామగ్రిని డీఈవో దుర్గా ప్రసాద్ బుధవారం అందజేశారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు సబ్బులు, కొబ్బరి నూనె, టీషర్టులు ఇతర సామగ్రిని సొంత ఖర్చుతో అందజేసినట్లు తెలిపారు. జీసీడీవో వనిత, ఎంఈవో రాజ గంగారాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ వితరణ

నవీపేట, జనవరి 24: మండలంలోని నాళేశ్వర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు బుధవారం డెడ్‌బాడీ భద్రపరిచే ఫ్రీజర్‌ను స్థానిక బజరంగ్ యూత్ సభ్యులు వితరణ చేశారు. సర్పంచ్ ద్యాగ సరిన్, బినోలా సొసైటీ చైర్మన్ మగ్గిరి హన్మాండ్లు, ఉప సర్పంచ్ బాగాజీ లక్ష్మణ్, బెల్లాల్ నర్సింగ్‌రావు, గిరినాథ్, చిన్నదొడ్డి ప్రవీణ్, పుప్పాల సురేశ్, గణేశ్, రమేశ్, సుధాకర్ తమ వంతు విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిమ్మపురం సాయరెడ్డి, రాజన్న, సంజీవ్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- నందిపేట్, జనవరి 24: చీంరాజ్‌పల్లిలో పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా పశు వైద్యాధికారి జగన్నాథ చారి రైతులకు పాడి పెంపకంపై పలు సూచనలు చేశారు. పశువులకు చికిత్స చేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకుడు డాక్టర్ మాజీద్, సర్పంచ్ గణేశ్, ఎంపీటీసీ శ్రీనివాస్, పాలకేంద్రం అధ్యక్షుడు గాంధీ, సిబ్బంది పాల్గొన్నారు.
- బోధన్, జనవరి 24: హైదరాబాద్‌లో ఈనెల 29న నిర్వహించనున్న తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సమావేశానికి జిల్లాలోని ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారం మోహన్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.
- ఆర్మూర్‌టౌన్,జనవరి24: పట్టణంలోని అంగడి బజార్‌లో తూనికలు, కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తూనికలు, కొలతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
- ఆర్మూర్‌టౌన్,జనవరి24: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. తహసీల్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.
- బాల్కొండ, జనవరి 24: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల రక్త నమూనాలను సేకరిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ సూర్యనారాయణ యాదవ్ తెలిపారు. బుధవారం పలువురు విద్యార్థుల నమూనాలు సేకరించారు. 8వ తరగతి నుంచి జూనియర్ కాలేజీ వరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంఈవో రాజేశ్వర్ మాట్లాడుతూ రక్తహీనత ఉన్న వారికి మందులు అందజేస్తామని తెలిపారు.
- కమ్మర్‌పల్లి, జనవరి 24: స్థానిక కేబీఏ ఇండోర్ స్టేడియంలో ఈనెల 26, 27 తేదీల్లో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మండల బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.అహ్మద్ బుధవారం తెలిపారు. వివరాలకు తిరుపతి 9440295523, పవన్ 9912179291ను సంప్రదించాలని కోరారు.
- ఏర్గట్ల, జనవరి 24: తొర్తి ఊర చెరువు తూముకు మరమ్మతు చేపట్టాలని కోరుతూ గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు తహసీల్దార్ యూసుఫ్‌నకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.
- మాక్లూర్, జనవరి24: మండల కార్యాలయాల సముదాయం ఎదుట ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని(ఏఆర్‌ఎస్‌కే) తహసీల్దార్ ఎంఏ షబ్బీర్, ఏవో పద్మ బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల స్టాకు వివరాలు డీలర్ కరుణాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేశామన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తా

మాట్లాడుతున్న అల్జాపూర్ శ్రీనివాస్

ఆర్మూర్‌టౌన్, జనవరి24: బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తానని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు అల్జాపూర్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని క్షత్రియ కళాశాలలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రపంచమంతా తిలకించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు సాధించిన శ్రీనిధి

కంఠేశ్వర్, జనవరి 24 : నగరంలోని నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సాధించినట్లు పాఠశాల ఏజీఎం శివాజీ బుధవారం తెలిపారు. పీపీ -1 చదువుతున్న శ్రీనిధి చిన్న వయస్సులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, 9 జాతీయ చిహ్నాలు, జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం తదితర వాటిని చదవడం ద్వారా రికార్డు సాధించినట్లు తెలిపారు. విద్యార్థినితో పాటు తల్లిదండ్రులు సుష్మారాణి – వెంకటేశ్‌ను పాఠశాల తెలంగాణ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీపాటిల్, ప్రిన్సిపాల్ జోత్స్న, ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు.

29న నిధి ఆప్కే నికట్ 2.0

కంఠేశ్వర్, జనవరి 24 : నిధి ఆప్కే నికట్ 2.0 కార్యక్రమాన్ని ఈనెల 29న నిర్వహించనున్నట్లు నిజామాబాద్ ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ గణేశ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర మోటార్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డిలోని శాంతినికేతన్ విద్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పీఎఫ్ చందాదారులు, పెన్షనర్ల ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

డ్రైవర్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ సీఐ

ఖలీల్‌వాడి, జనవరి 24 : డ్రైవర్స్ డే సందర్భంగా రీజియన్‌లోని వివిధ డిపోలో ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లను బుధవారం పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్లు ప్రాంతీయ అధికారి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ పాల్గొని యాక్సిడెంట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ..

ఆర్మూర్‌టౌన్, జనవరి24: పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో ఆవరణలో ఉత్తమ డ్రైవర్లను డిపో ఆవరణలో డీఎం ఆంజనేయులు బుధవారం సన్మానించారు. డీఎం మాట్లాడుతూ డ్రైవర్స్ డే సందర్భంగా ఉత్తమ డ్రైవర్లను సన్మానించినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల విరాళం

మోస్రా (చందూర్), జనవరి 24 : మోస్రా ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో చదివిన 1998–1999 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు రూ. 6 వేల నగదును బుధవారం అందజేశారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు నగదును అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు హన్మాండ్లు, మహిపాల్, రాజు, అర్షాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి రూ.50 వేల చెక్కు అందజేత

ధర్పల్లి/ మోస్రా (చందూర్), జనవరి 24 : ధర్పల్లి మండలంలోని డీబీ తండాకు చెందిన జీవన్‌కు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కును ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ఎంపీటీసీ గుగులోత్ స్వామి, నాయకులు నజీర్, సంతోష్, రవి, రవీందర్ పాల్గొన్నారు. మోస్రాలో దివ్యాంగుడైన ఎంగన్నగారి రాములుకు జడ్పీటీసీ సభ్యుడు గుత్ప విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ పిట్ల ఉమా శ్రీ రాములు రూ. 50 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీవో రఫీ పాల్గొన్నారు.

200 మందికి కంటి పరీక్షలు

వర్ని, జనవరి 24 : మండలకేంద్రంలోని వడ్డేపల్లిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను బుధవారం నిర్వహించారు. శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్స చేస్తామని చెప్పారు. అనంతరం వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఠాగూర్, మేక వీర్రాజు, నేమాని వీర్రాజు, దొరబాబు, నామాల సాయిబాబా, జాస్తి శివ నాగేశ్వరరావు, కళాధర్ రావు, భారత్ గ్యాస్ నర్సయ్య, విఠల్, కనకరాజు పాల్గొన్నారు.

నగరంలోని గంగస్థాన్ ఫేజ్–2లో ఆరుగురు దివ్యాంగులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి బుధవారం స్కూటీలు (త్రిచక్రవాహనాలు) అందజేశారు. జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. –సారంగాపూర్, జనవరి 24

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

★నేను బొందలపాటి రాణి భర్త పేరు: కీ||శే|| బొందల పాటి వెంకటరత్నం, వయస్సు 66, అడ్రసు: ఫ్లాట్ నెం.301, శ్రీ శ్రీనివాస హైట్స్.సాయి హిల్స్ గోకుల్ ఫ్లాట్స్. వెంకటరమణ కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణ రాష్ట్రం. నేను తేది: 21.01.2024 నాడు నా యొక్క నెం: 1265/2003 గల ఒరిజినల్ రిజిస్టార్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ రిజిస్టేషన్ డాక్యుమెంట్ ని తీసుకొని ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎన్‌టీఆర్ చౌరస్తాకి వెళ్లే మార్గమధ్యలో ఎక్కడో పడిపోయింది. కావున దొరికిన వారు ఈ నెంబరుకు తెలియజేయగలరు,Cell: 98667 74408
NTZ-318798

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.